

# సూర్య

నిత్య దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,3 ఆగస్టు 2025

8 పేజీలు


## అధికారులు సమర్ధవంతంగా

# పని చేయాలి

– జెడ్పి సమావేశంలో కేంద్ర మంత్రి వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా,డిప్యూటీ స్పీకర్ కనుమూరి విప్ బొలిశెట్టి ,జెడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ,జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ తెలిపారు.శనివారం స్ధానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా సత్య నారాయణ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్బంగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వం వేలాది కోట్ల నిధులను అందిస్తున్న దన్నారు.దేశ,రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోడి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ విశేషకృషి చేస్తున్నారన్నారు.అన్నదాత సుఖీభవ మొదటి విడత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాల కింద రూ.7వేలు చొప్పున ఈరోజు రైతులకు అందజేయడం సంతోషదాయకమన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతతో కూడిన పోలవరం ప్రాజెక్ట్, కొల్లేరు అంశాలువున్నా యన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసేందుకు, కొల్లేరు సమస్య పరిష్కరించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ రైట్ టూ ఎడ్యుకేషన్ కార్యక్రమం కింద ప్రవేటు పాఠశాలల్లో 25శాతం


- తరువాయి 2లో..

## రైతుల సంక్షేమానికి

# కూటమి ప్రభుత్వం కృషి

– ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్న మంత్రి రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రైతాంగానికి పెట్టుబడి సాయంగాఅన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. వేలాదిమంది రైతులతో కలిసి శనివారం భారీ ట్రాక్టర్ల ర్యాలీని మంత్రి రామానాయుడు నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా సాగిన ర్యాలీలో మంత్రి రామానాయుడు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ర్యాలీలో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు ట్రాక్టర్లపై తరలివచ్చారు. ట్రాక్టర్లను టిడిపి,జనసేన, బిజెపి జెండాలతో పాటు బెలూన్లతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం 14వేలు కలిపి మొత్తంగా 20వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున మోడీ,చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అచ్చం నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు లబ్దిచేకూరుతుందన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికి వదిలేయడం తో రైతులు కష్టాలు అనుభవించార న్నారు. నాడు వ్యవసాయ శాఖను మూత వేసి నేడు రైతులపై జగన్ ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఆక్సిజన్ లాంటి ఇన్సూరెన్స్‌ను మర్చిపోయి చెల్లించలేదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు

- తరువాయి 2లో..

## పాము కాటుకు గురైన బాలుడుని ఆదుకోవాలి..

– రోజు రోజుకు దిగజారుతున్న ఆరోగ్యం

– బాలుడు కాలు నలుపు రంగులోకి మారిపోతున్న వైనం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని దొరసానిపాడు గ్రామానికి చెందిన చిరపు ఏసు 13 ఏళ్ల బాలుడు. మేకలు కాయడానికి వెళ్లి పొడపాము కాటుకు గురైన సంఘటన పది రోజులకు క్రితం దొరసానిపాడు గ్రామంలో జరిగినది. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యం అందించి బాలుడిని తల్లిదండ్రులు ఇంటి వద్దకు తీసుకువచ్చి ఉంచిన కానీ కాలు రోజురోజుకీ నల్లబడిపోయి

- తరువాయి 2లో..

## అన్నదాత సుఖీభవలో 1,60,968 రైతులకు

# రూ.107.08 కోట్లు

– వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి

– ఎమ్మెల్యే రోషన్ కుమార్ ,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి







**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకంలో ఏలూరు జిల్లాలోని1,60,968 రైతులకు రూ.107.08 కోట్ల రూపాయలు అందించామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. కామవరపు కోటలోని ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో శనివారం రైతులతో పండగ లాంటి వాతావరణంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్‌తో కలిసిపాల్గొని, రైతులకు అన్నదాతా సుఖీభవ పథకంలో రూపక చెక్కును అందజేశారు.ముందుగా కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ జ్యోతిని వెలిగించి కార్యకమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ రైతుని జిల్లాలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో గుర్తించి వారి ఖాతాలలో 7వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 8 మంది రైతులకు డ్రోన్లు అందించామని, అర్హత, ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే డ్రోన్లు అందిస్తామన్నారు. శాసనసభ్యులు సొంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

- తరువాయి 2లో..

## శ్రీమహాలక్ష్మి,అంకమ్మ,మద్దిరావమ్మ, చంద్రమ్మ తల్లి వార్లకు పూజలు

– మొక్కులు సమర్పించిన మంత్రి కొలుసు పార్ధసారధి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి కొత్త ఈదర గ్రామంలో వెంచివున్న శ్రీశ్రీశ్రీ చంద్రమ్మ, మహాలక్ష్మి, మద్దిరావమ్మ,అంకమ్మ,తల్లులను, కొలువులు, మరియు బోనాల జాతర సందర్బంగా శనివారం అమ్మ వార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి,అమ్మ వార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించారు. మంత్రి సారధికి మొదటిగా మేళ తాలాలతో,బాజా భజంత్రీలతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు చిన్నారులు,

- తరువాయి 2లో..

# అధికారులు సమర్ధవంతంగా పని చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

సీట్లను పేద విద్యార్థులకు కల్పించి చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈవిషయాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.పిల్లల ఫీజులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. భవిష్యత్‌లో ప్రవేటు పాఠశాలల్లో 25శాతంసీట్లు పేదవిద్యార్థులతో భర్తీచేసేందుకు ప్రణాళిక చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యులు, డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్, జెడ్పిటిసిలకు, యంపిపిలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జెడ్పి సర్వసభ్య సమావేశం ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని ఈ దృష్ట్యా ప్రతి అధికారి తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాల న్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అన్నదాత సుఖీభవ పదకం కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రత్యేక అధికారులుగా హాజరు అయ్యారన్నారు.ఇందుమూలంగా సమావేశానికి కొంతమంది అధికారులు హాజరు కావడం ఆలస్యం జరిగిందని, ఇది కాకుండా వేరే కారణం చేత హాజరు కాని అధికారులుకు సంబంధించి విచారణచేస్తామన్నారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ చర్యలు మూలంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నెరవేరుస్తుందన్నారు.సమావేశంలో కొవ్వూరు ఆర్డిఓ సుస్మితరాణి,పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓ యం.వెంకటేశ్వర్లు,జెడ్పి సిఇవో ఎం. శ్రీహరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జెడ్పిటిసిలు, ఎంపిపిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ పథకంలో మొదటి విడతగా రూ. 7వేలు జమ



**– వ్యవసాయ అధికారిణి**
**బి.దేవీ స్వరూప**

**పెనుమంత్ర, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకము ద్వారా శనివారం రైతు కుటుంబాల వారి బ్యాంక్ అకౌంట్ ఖాతాలకు మొదటి విడతగా 7వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి బి.దేవీ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు వీక్షించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని మండలంలోని అన్ని ఆర్. ఎస్.కే.లలో ఉన్న టీవీల ద్వారా ఏర్పాటు చేయడం జరిగినదని ఆమె పేర్కొన్నారు. ఈ అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా పెనుమంత్ర మండలానికి 4528 రైతు కుటుంబాలకుగాను 3.17 కోట్ల రూపాయలు రైతులు బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఉన్నటువంటి రైతులు రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం : డ్రైవరు,మరో వ్యక్తి మృతి







**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని లైన్ గోపాలపురం వద్ద హైవే పై జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు.రాజమండ్రి వైపు నుంచి ఏలూరు వైపు వెళ్తున్న కోళ్ల లోడు ఐచర్ వ్యాను లైన్ గోపాలపురం వద్ద ఫ్లై ఓవర్ ఎక్కుతున్న ఇసుక లోడు లారీని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కోళ్ల వ్యాన్ డ్రైవర్, మరొక వ్యక్తి ఘటనా స్థలంలోనే మృతి చెందగా మూడో వ్యక్తి స్వల్పగాయాలు కావడంతో 108 వాహనంలో భీమడోలు ఆస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటన తీవ్రతకు వ్యాన్ ముందర భాగంగా ఛిద్రం కావడంతో క్రైన్ సాయంతో పోలీసులు వాహనాలు విడదీసి డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీశారు. భీమడోలు సిఐ విల్సన్ ద్వారకాతిరుమల, భీమడోలు ఎస్ఐలు సుధీర్, సుధాకర్‌లు ఘటనాస్థలానికి చేరుకుని, ట్రాఫిక్ ను నియంత్రించి, మృతుల వివరాలు సేకరిస్తున్నారు.

# గుండె పోటుతో ఆటో డ్రైవర్ మృతి

**పాలకోడెరు, మేజర్ న్యూస్:** పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామానికి చెందిన (44) కొమ్మరపూడి శ్రీనివాసు ఆటోలకు సరిగ్గా కిరాయిలు లేకపోవడంతో కుటుంబ పోషణకొరకు ఇటీవల లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉండ్రాజవరం రోడ్డులో లారీ డ్రైవింగ్ చేస్తుండగా గుండె నొప్పి రావడంతో లారీని పక్కన పెట్టి మెడికల్ షాపుకి వెళ్లే క్రమంలో గుండె నొప్పి ఎక్కువ అవడంతో అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న భీమవరం చైతన్య ఆటో యూనియన్ నాయకులు, స్నేహితులు శనివారం పాలకోడేరు ఆయన నివాసం వద్దకు చేరుకుని శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యూనియన్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవలో 1,60,968 రైతులకు రూ.107.08 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

కట్టుబడి ఉందన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. జిల్లాలో అన్నినియోజకవర్గాలకన్నా అధికంగా చింతలపూడి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 36 వేల 818 మంది రైతులకు 24.55 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. దీనిలో అధికంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులు ఉన్నారన్నారు. ఆధార్ సీడింగ్ లేకపోవడం వంటి కారణాలతో అర్హతఉండి అన్నదాతా సుఖీభవ మంజూరు కానీ రైతులు 155251 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫోన్‌చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్డీఓ దేవకీదేవి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యాం సుందర్ శేషు, స్థానిక నాయకులు ముత్తారెడ్డి,రైతు నాయకులు మారుమూడి మల్లిఖార్జునరావు,నంబూరి రాజా, రామలింగేశ్వరరావు, కంఠమని శ్రీనివాస రావు, సాయి కృష్ణ,ఎంపిపిలు,జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచిలు, స్థానిక నాయకులు, ప్రభుతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారణాసిలో పిఎం కిసాన్ కార్యక్రమాన్ని వారణాసి ప్రారంభించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమం, ప్రకాశం జిల్లా దర్శి మండలంలో అన్నదాతా సుఖీభవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న కార్యక్రమాల లైవ్ ప్రోగ్రాంలను ముఖ్యఅతిదులు, రైతులు తిలకించారు. అనంతరం సభ ఆవరణలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయల ప్రదర్శనలు, వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన సాంప్రదాయ వ్యవసాయ స్టాల్స్ ను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలించారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**మొదటిపేజీ తరువాయి**

రామరాజు,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు,పి.రాంభద్ర రాజు,కడలి గోపాలరావు,పీతల శ్రీనివాస్,బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, రుద్రరాజు సత్య నారాయణ రాజు,బోనం చినబాబు,తులా రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది,ఎర్రం శెట్టి పద్మారావు,ఇంటి శ్రీరాములు, పొట్టూరి శ్రీనివాస్ పాలవలస తులసి రావు, పులఖండం వీర రాఘవులు,ఆర్డీవో దాస్ రాజు,వ్యవసాయ శాఖ మురళి కృష్ణ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన బాలుడుని ఆదుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

వాపు వచ్చి బాలుడు తీవ్ర ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులు చూసి తట్టుకోలేక నాటు వైద్యం వరకు కొయ్యలగూడెం నాటు మందు ఇప్పించారు. బాలుడు తల్లిదండ్రులు చిరపు గోపి నాంచారమ్మ మేకలనుకాయుచు జీవనం కొన సాగించువారు. బాలుడు దొరసానిపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు ఆరో తరగతి వరకు చదివి ద్వారకా తిరుమల హై స్కూల్ కు ఏడవ తరగతిలోకి ప్రమోట్ అయినాడు.

దొరసానిపాడు గ్రామంలో 6 7 8 తరగతులు ఎంపీపీ స్కూల్ నందు తొలగించి ద్వారకాతిరుమల నందు కలుపుట వలన బాలుడు దూరముగా ఉన్న ద్వారకా తిరుమల స్కూలుకు వెళుటకు ఇబ్బంది వల్ల బడి మానేసి మేకలు వద్ద ఉంటున్నాడు ఆ మేకలుగా కాసే సమయంలో బాలుడిని పొడపాము పట్టుకుని పీకినది. సరైన వైద్యం అందక బాలుడు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ ప్రజలు నాయకులు గ్రహించి వెంటనే సహకరించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

స్కూల్ మా ఊర్లోనే ఉంటే మా పిల్లోడు స్కూల్‌కి వెళ్లేవాడని ఇలా జరిగేది కాదని తల్లిదండ్రులు అన్నారు. ద్వారకా తిరుమల స్కూల్ నందు లాంగ్ ఆబ్సెంటు గా చూపించి తప్ప పిల్లోడిని ఏ రోజు స్కూల్ కి రమ్మని ఫోన్ చేసిన దాక లాగానే స్కూలుకు రప్పించే ప్రయత్నం గానీ ఉపాధ్యాయులు చేసినట్టు తెలియ రాలేదు. ఊర్లో ఉండే సహాయకు నర్సింగ్ మిడ్ వైఫరీ, మహిళా పోలీస్ పోలీస్ ఎంతమంది ఉన్నా బాలుడికి పాము కలిసిన విషయం ఊర్లో అధికారులు కానీ నాయకులు గానీ తెలియక పోవడం గమనార్హం.

# శ్రీమహాలక్ష్మి,అంకమ్మ,మద్దిరావమ్మ, చంద్రమ్మ తల్లి వార్లకు పూజలు

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవార్ల దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని,అమ్మవారి దయ రాష్ట్రంపై ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని,తద్వారా మంచి పరిపాలన అందించాలని అమ్మవార్లను కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బెక్కం గోపి,ఎంపీటీసీ బెక్కం వెంకట శ్రీనివాసరావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్, వేణు,సర్పంచ్‌లు దొండపాటి ఏసుపాదం, జలసూత్రం వంశీ కృష్ణ,నాయకులు ఎస్ ఎస్ బాబు,మడుపల్లి గోపాల్,నెరుసు సతీష్, నలజాల హరి,దొండపాటి చిట్టి బాబు తదితర నాయకులు,కార్యకర్తలు, వేదపండితులు,స్థానిక ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ సేవలు వినియోగించుకోవాలి

**– న్యాయమూర్తి గంగరాజు**




**నర్సాపురం, మేజర్ న్యూస్:** నల్సా "జాగ్రితి" పథకం (గ్రామీణ స్థాయిలో న్యాయ అవగాహన , సమాచార పారదర్శకత) లో భాగంగా నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ శనివారం స్థానిక చలువపేట లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి జి. గంగరాజు ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అన్ని వర్గాల వారికి అందించే న్యాయ సేవలు, పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉమ్మడి కుటుంబవ్యవస్థను పునరుద్ధరించడానికి అందరూ ప్రయత్నించాలన్నారు. పసిపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి పోక్సో చట్టం అమల్లోకి వచ్చిందని అన్నారు. మరో న్యాయమూర్తిఎస్. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ గురించి వివరించారు. కె.ఎస్ మూర్తి , సబ్ పోస్టుమాస్టర్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో పొదుపు చేసుకునే స్కీములు ఉన్నాయని, ప్రతి నెల రికరింగ్ డిపాజిట్ చేయడం ద్వారా ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచన్నారు.

టౌన్ యస్ ఐ ,జయ లక్ష్మీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు,హై కోర్టు సోజన్యంతో సామాన్య ప్రజలకు న్యాయ వ్యవస్థపై అవగహన కలిగించే ఆవశ్యకత ఎంతైనా అవసరమని గుర్తించిఇలాటి విషయాలపై అవగహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలద్వారా అందించే వైద్య సదుపాయాలను సతీష్ వివరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, న్యాయవాదులు దానయ్య నాయుడు, ఫణికర్, ఆనంద్ బాబు, పోస్టల్ అధికారి మూర్తి, రెవెన్యూ అధికారి పెద్దిరాజు, మహిళా ఎస్.ఐ జయలక్ష్మి, సతీష్ కుమార్, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాస్, వి.ఆర్వో. పారా లీగల్ వాలంటీర్ లు విజయ్, రాంబాబు, వరలక్ష్మి, ప్రతిభ, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వృక్షాలతో పొంచిన్న ప్రమాదం



**కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్ అండ్ బి రోడ్డును ఆనుకుని ఉన్న ఎండిన భారీ వృక్షంతో ప్రమాదం పొంచి ఉన్నదని స్థానిక ప్రజలు భయం ఆందోళనకు గురి అవుతున్నారు. కోయిలగూడెం మండలం దిప్పకాయలపాడు గ్రామం వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ దగ్గర భారీ వృక్షం ఉంది. గుర్తుతెలియని వ్యక్తులు వృక్షం మొదలు గొడ్డలితో నరకడం వల్ల పూర్తిగా చనిపోయింది.

ఆ వృక్షం పూర్తిగా ఎండిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. దూర ప్రాంతాలకు ఈ రోడ్డు వెంబడి నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. ఆటోలు, బస్సులు, బైకులు విద్యార్థులతో స్కూల్ బస్సులు నిత్యం తిరుగుతూనే ఉంటాయి, ఎండిన వృక్షం దగ్గరికి వచ్చేసరికి ప్రజలు ఎప్పుడు కూలిపోతుందోనని భయానికి గురి అవుతున్నారు. దీనికి తోడు చెట్టు వెంబడి ఉప విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ లైన్లు తో విద్యుత్ సరఫరా నిత్యం అవుతుందని చెట్టు విద్యుత్ తీగల మీద పడి మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని ప్రజలు అంటున్నారు. అసలే వర్షాకాలం అవడంతో తుఫాన్లుతో భీకర గాలులు వల్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలకు ఒరుగుతున్నాయని ఎండిన వృక్షంతో ప్రమాదం పొంచి ఉన్నదని వెంటనే ఆర్ అండ్ బి,విద్యుత్ అధికారులు చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి సహకారంతో చించినాడ సొసైటీ అభివృద్ధికి కృషి

**– సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు**



**యలమంచిలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ విమల రామానాయుడు సహకారంతో చించినాడ సొసైటీ అభివృద్ధికి కృషిచేస్తానని సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు సత్యనారాయణరాజు (వైజాగ్‌రాజు)అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో సూర్య విలేకరితో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నిమ్మల సహకారంతోనే ఈ పదవి తనకు వరించిందన్నారు. మంత్రినిమ్మల తనపై ఉంచిన నమ్మకాన్నివమ్ము చేయకుండా సొసైటీ అభివృద్ధికి, రైతు సమస్యల పరిష్కారానికి, గ్రామ ప్రజలందరి సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. గతంలో సొసైటీ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు సత్యనారాయణ రాజు ఆర్ఎస్),రుద్రరాజు సూర్యనారాయణ రాజు సీనియర్ సిపిఎం నాయకులు కేతా సూర్యరావు,ఈదా డేవిడ్ తదితరులు సొసైటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు.

రుద్రరాజు సూర్యనారాయణ రాజు అయితే కోట్లు విలువ చేసేసే తన సొసైటీ స్థలాన్ని సొసైటీ అభివృద్ధి కోసం తృణ ప్రాయంగా వదులుకున్నారని భావోద్వేగంతో ఆయన గుర్తు చేశారు.

# ఇసుకపాడు అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండలం ఇసుకపాడు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని అందులో భాగంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి పుష్కలంగా ఉంటుందని తల్లిపాలు ప్రతి గంటకు ఒకసారి బిడ్డకు ఇవ్వాలని వాటిలో తగినంత ఉష్ణోగ్రత కలిగి ఉంటాయి అని అమృతం కన్నా తల్లిపాలు చాలా గొప్పవని తల్లిపాలు 6 నెలల వరకు బిడ్డకు ఇవ్వాలని తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుందని అలాగే పిల్ల తల్లులు ముఖ్యంగా ఆహారంలో ఆకుకూరలు పండ్లు పాలు కూరగాయలు పప్పులు అధిక సంఖ్యలో చేసుకుంటే తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారనివారన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు చంటి పిల్లల తల్లులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి కృషి

**– కొమరం భీం యూత్ అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఆదివాసీల అభివృద్ధికి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని కొముఠం భీం యూత్ అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలో పివికే గ్రౌండ్ నందు ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్దం వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీలు తమ హక్కులను తెలుసుకోలేక వెనకబడి ఉన్నారని అన్నారు ఆదివాసీల హక్కులను వివరించి అభివృద్ధి చెందేలా ఆదివాసీలను చైతన్యం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన కె ఆర్ పురం ఐటీడీఏ కార్యాలయం నందు నిర్వహిస్తారని ఆ కార్యక్రమంలో కొమరం భీమ్ యూత్ తరఫున అత్యధికంగా ఆదివాసీలు పాల్గొనేలా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు, కార్యదర్శి పండు జగదీష్, కొమరం భీమ్ యూత్ సభ్యులు తామ సింగన్న దొర, మొడియం సాయి, బొగ్గం రాంబాబు, పరిషిక రమేష్, చిర్రి పవన్, మడకం తమన్న దొర, మడకం బాలకృష్ణ, కొలుము రాజకుమార్, కోరం రవికుమార్, ఎం అంజి ,చింతం పుల్లారావు, పండు సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సంతాకల సేకరణ



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ప్రజలపై అధిక బారాంగా ఉన్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మరింత భారాలు పెరిగే విద్యుత్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులకు బిగించ వద్దని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీ న విద్యుత్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల బికేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజావేదిక రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శనివారం ఉదయం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రసార కార్యక్రమం,సంతకాల సేకరణ ప్రజలనుండి సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామల,బాల యేసు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు టిడిఎ,ఎన్ డి ఏ కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ బారాలు మోపమని చెప్పడం జరిగిందని అధికారం లోకి వచ్చాక అనేక రూపాలలో విద్యుత్ బారాలు ప్రజలపై ఎన్డీఏ ప్రభుత్వం మోపిందని వారు ఆరోపించారు. తిమ్మాపురంలో జరిగిన ప్రసార కార్యక్రమం,సంతకాల సేకరణలో బికేఎంయు ద్వారకాతిరుమల మండల సహాయ కార్యదర్శి యడ్లపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం ,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యకర్తలు పెండ్లి భూషణం, యడ్లపల్లి లక్ష్మి, యడ్లపల్లి సుబ్బారావు, పెండ్లి కోటేశ్వరరావు, షేక్ దుర్గాదేవి కుమారి, జూన్నూడి మార్తమ్మ, యడ్లపల్లి మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **ANGARA RENUKA**, W/o **DURGA PRASAD VENKATAPURAM** resident of D.No.1-57, VENKATA PURAM, VENKATA PURAM, LANKALAKODERU, PALAKOL MANDAL, W.G Dt, A.P have changed my name from **BORRA RENUKA** (old name) to **ANGARA RENUKA** (new name). Henceforth, all my documents, Passport etc. will be continued with my new name **ANGARA RENUKA**.

# పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి : ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** 2027 జూలైలో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని హిందూ దేవాలయాలను అభివృద్ధి చేయాలని, అవసరమైతే కొత్త దేవాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర యాత్రికులకు తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ శాఖలు యన్ హెచ్ 216ను ఆనుకుని ఉన్న రహదారులను సీసీరోడ్లుగా అభివృద్ధి చేయడానికి, రోడ్ల మరమ్మత్తులు కొత్త రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారులో వోల్టేజ్ సమస్యలు నివారించేందుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల కోసం ప్రణాళికలు రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. టూరిజం అభివృద్ధికి,మున్సిపల్ పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పుష్కరాల సమయంలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు 12 ఘాట్లను పటిష్ఠం చేసి, రక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఏటిగట్ల పరిరక్షణ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో దాసిరాజు, టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంత రావు,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, నరసాపురం మండల జనసేన అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, మొగల్తూరు మండల జనసేన అధ్యక్షుడు కొల్లాటి గోపి,వలవల నాని వాతాడి కనకరాజు మున్సిపల్ కౌన్సిలర్లు, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు జన సైనికులు వీర మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళు,ఖాళీ స్థలాల సర్వేకు అందరూ సహకరించాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** గ్రామంలో ఉన్న ఇళ్ళు, ఖాళీ స్థలాల సర్వే కు అందరూ సహకరించాలని భట్లమగుటూరు గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి రాజు కోరారు. పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్వమిత్రా గ్రామసభ నిర్వహించారు. గ్రామ సచివాలయం వీఆర్వో మంగతాయారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు తమ ఇళ్ల స్థలాలు,ఖాళీ స్థలాలు సర్వే చేసి కొలతలు వేసి మక్కులు వేయించి,ఎవరి స్థలాలు వాళ్లకి అప్పచెప్పుతామని అన్నారు. గ్రామస్తులందరూ స్థలాలకు సంబంధించిన పత్రాలు, ఇంటి పన్నుల రసీదులు తమ వద్ద ఉండాలని గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు జంగం చిట్టిబాబు జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ, బిజెపి అధ్యక్షులు పేర్రాజు, పెనుమంట్ర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలమూరు రాజేష్, టీ డీ పి ప్రధాన కార్యదర్శి గంటా శ్రీను, స్థానిక నాయకులు ప్రసాద్ రాజు, గంటా ప్రసాద్ ,సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఏడుకొండలు, సర్వేయర్ పృథ్వి, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి,పంచాయతీ సిబ్బంది,వెలుగు సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చించినాడలో తల్లిపాల వారోత్సవాలు



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలంలోని చించినాడ అంగన్వాడి 2 కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ ఎంఎన్ పద్మావతి హాజరై ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలను ఇవ్వడం బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని తద్వారా రోగ నిరోధక శక్తి కి దోహదపడుతుందని, కనీసం బిడ్డకు కానీసం ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు బి రజిని, ఎన్ సుజాత, కె భారతి, జి సత్యవతి తదితరు లు పాల్గొన్నారు.

# మరో జన్మ ఎత్తినా జగన్ ముఖ్యమంత్రి కాలేరు

– ప్రతి రైతు ఖాతాలో రూ.7వేలు జమ : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి సర్కారు నిలబెట్టుకుంది. అన్నదాతా సుఖీభవ నిధి కింద ప్రతి రైతు ఖాతాలో తొలి విడతగా రూ.7 వేలు జమ చేసింది. కేంద్ర వాటా కింద రూ.2 వేలు, రాష్ట్రం వాటా కింద రూ.5 వేలు కలిపి రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాలో వేసింది. ఒక్కో ఏడాది రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు లబ్ధి చేకూరిందని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వెంకట రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్యే అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు రాష్ట్ర ప్రజలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులను పేదలను ఆదుకునేందుకు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని అటువంటి వారిపై వైసీపీ ప్రభుత్వం గతం మరిచి ప్రజల వద్దకు రావడం వారి అవివేకమని అన్నారు. మరో జన్మ ఎత్తిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాలేరని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు మండల అధికారులు, హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీమతి కె. కౌసర్ భానో, తాడేపల్లిగూడెం మరియు పెంటపాడు మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పాటు వర్తనపల్లి కాశి, పుల్ల బాబి,రామ్ లక్ష్మణ్ బ్రదర్స్, ఆకాశపు స్వామి, పరిమి కుమార్, పాలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరైనారు.

## చిట్టినేని కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి పార్ధసారధి



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** మండలం పరిధి ఈదులగూడెం గ్రామంలో శనివారం ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివరామ కృష్ణ తండ్రి సిఎచ్ హనుమంతరావు ఇటీవల మరణించడం తెలుసుకొని రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి వారి కుటుంబ సభ్యులను కలిసి,పేరు, పేరున పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఓదార్చారు. శివరామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు, తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీకి, ఎన్నో సేవలు చేస్తున్న కుటుంబం అన్నారు. అలాంటి కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రి అన్నారు. శివరామకృష్ణ కు అండ దండగా ఉంటూనా వంతు సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు, మంత్రి వెంట మండల టీడీపీ అధ్యక్షులు ఎన్ వేణు, మండల టీడీపీ కార్యదర్శి కె సాంబశివరావు,ఎస్ ఎస్ బాబు,ఎం.గోపాల్, నెరుసు సతీష్ ఎన్ హరి,డి ఏసు పాదం,డి చిట్టిబాబు జె రాజా తదితర తెలుగుదేశం,నాయకులు,కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## క్రైస్తవులపై దాడులు కొనసాగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం

– నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు




**ఏలూరు,మేజర్ న్యూస్:** చత్తీస్‌గడ్‌లో అరెస్ట్ అయిన క్రిస్టియన్ సిస్టర్లకు బెయిల్ రావటం ఆనందదాయకమని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని,లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని,అకారణంగా క్రిస్టియన్ నన్సును పదిరోజులుగా చత్తిస్‌గడ్ జైల్లో పెట్టడం దుర్మార్గపు చర్యని పేర్కొనారు. శనివారం స్థానిక ఎన్ఆర్ పేటలో జరిగిన కార్యక్రమంలో వర ప్రసాదరావు మాట్లాడుతూ క్రిస్టియన్స్‌కు రక్షణ కల్పించాలని, క్రిస్టియన్ ఆస్తులు కాపాడాలని, మత బోధకులపై దాడుల అరికట్టాలని,దళిత క్రైస్తవ లను ఎస్సీలుగా గుర్తించాలని,ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కేరళ అధ్యక్షులు కొలనూరు షాజీ,ఎన్జీవో కొలకలూరి ప్రభ,బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఏపీ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గోదావరి గట్టుపై సదుపాయాలు కల్పించండి : ఎంఏ షరీఫ్



**నర్సాపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మండలి చైర్మన్ ఎం ఏ షరీఫ్ మున్సిపాలిటీ పరిధిలోని పంటిరేవు నుండి హిందూ స్మశాన వాటిక వరకు వీధిలైట్లు సానిటరీ నిర్వహణ చాలా అద్వానంగా ఉందని వెంటనే తగిన ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. మున్సిపల్ ఏఈ భరత్,సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ను పిలిచి గోదావరి బండ పొడుగునా లైటింగ్ వ్యవస్థ పిచ్చి మొక్కలు ఎక్కువగా మొలవడం వల్ల నరసాపురానికి వచ్చే టూరిస్టులు అలాగే వాకర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది వెంటనే సరి చేయాలని విధి నిర్వహణలో అలసత్వం వద్దని ప్రజలకు ఇబ్బంది పడకూడదని వారికి సూచించారు. రాబోయే గోదావరి పుష్కరాలకు ఎక్కువ నిధులు కూటమి ప్రభుత్వం ఇస్తుందని దానిని కూడా సద్వినియోగంఅయ్యేలా ప్రణాళికలు తయారు చేయాలని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సరిపల్లిలో అన్నదాత సుఖీభవ ప్రారంభం





**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని సరిపల్లి గ్రామంలోపి.ఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా వారి బ్యాంకు అకౌంట్ ఖాతాలకు నిధులను విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా వారణాసి నుంచి ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి గ్రామం నుండి లైవ్ టెలికాస్ట్ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకారఅభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్లు పెద్దిరాజు లు ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి రూ.2వేలు తోపాటు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.5వేలు మొదటి విడత మొత్తంగా 7వేల రూపాయలు రైతులు అకౌంట్లకు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఎవరైనా అర్హత లేని వాళ్ళు వ్యవసాయ శాఖ ద్వారా సవరించుకొని అర్హత పొందాలని ఎటువంటి ఇబ్బంది ఉన్న వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు. నరసాపురం నియోజకవర్గానికి వర్గ పరిధిలో 8 కోట్ల 8లక్షల రూపాయలు సొమ్ము రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతున్నదని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ సంబంధించిన 7వేల రూపాయలు రైతులఖాతాలకు ముఖ్యమంత్రి విడుదలచేస్తున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదా సురేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ జక్కం శివన్నారాయణ,జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మైల వసంతరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు,వాతాడి ఉమా మహేశ్వర రావు, బిజెపి నాయకులు వేముల శ్రీనివాసరావు,రవీంద్రనాథ్ ఠాగూర్,ఎంపిటిసి చెన్నం వెంకటరావు, వ్యవసాయ అధికారులు అబ్దుల్ రహీం జోషిల్లా, ఎమ్మార్వో ఎండిఓలు రైతులు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో మోడీ,చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని య ర్రంశెట్టిపాలెంలో రైతులు ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి" పథకాల కింద రూ. 7వేలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వైయస్ బాబులు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలురూ 7వేలు రైతుల ఖాతాలో వేశాయన్నారు. ఈ పెట్టుబడి రైతుకు ఎంతో సహాయపడుతు ందన్నారు.వైయస్,సర్పంచ్ తలనశెట్టివాసు శ్రీదేవి,రైతులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి : 8 మంది అరెస్టు

**దెందులూరు,మేజర్ న్యూస్:** పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద 51వేల 2వందల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. దెందులూరు మండలం వేగవరం గ్రామ శివారులలోని కొత్తపల్లి గ్రామంలో సపోటా తోటలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారని సమాచారంతో పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తన సిబ్బందితో దాడిచేసి 8మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పట్టిసీమ సుదర్శన కళ్యాణ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**పోలవరం,మేజర్ న్యూస్ :** శ్రావణమాసం సందర్భంగా పట్టిసీమ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సుదర్శన కళ్యాణ వేంకటేశ్వరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా పట్టిసీమ భక్తులు బొడ్డు నాగేశ్వరరావు,కొల్లు చెంచయ్య, కోడి సాయి దంపతులు ఆలయానికి వచ్చే భక్తులకు పులిహోర చక్కెర పొంగలి ప్రసాదాలు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఆలయంలో శ్రీవారికి అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో తూర్పుగోదావరి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తొమ్మిది శనివారాల మహిళా భక్తులు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# గుండుగొలను కుంటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ద్వారకా తిరుమల సెక్టర్ గుండుగొలను కుంట కోడ్ నెంబరు 62 అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల 2వ రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ టి మేరీ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రతి తల్లి కూడా తల్లిపాలను ఆరు నెలలు వరకు కేవలం తల్లి పాలన మాత్రమే ఇవ్వాలని, పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపే ముర్రుపాలు ఇచ్చినట్లయితే బిడ్డలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డ హక్కు తొలి టీకా గా ఉపయోగపడుతుందని, జీవితానికి కావచ్చుముల ఆరోగ్యమైన బలమైన పునాది వేసినట్లే అని, తల్లిపాలు బిడ్డకు వల్ల బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా,ఆర్థికంగా రక్షణ లభిస్తుందని సూచించారు అనంతరం ఏం సునీత మాట్లాడుతూ తల్లి గర్భంతో ఉన్నప్పుడు నుంచి బిడ్డకు పాలు ఇవ్వటానికి స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు బిడ్డకు వ్యవధి పెరుగుతుందని, తల్లికి గర్భాశయం క్యాన్సర్ ,రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌వి సర్జన్ అంగన్వాడీ కార్యకర్తలు ఎన్ అనంతలక్ష్మి, ఎం పుణ్యవతి, హెల్పర్ మంగ, తల్లులు, గర్భవతులు, పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఇటుకలకోట హెల్త్ విలేజ్ క్లినిక్



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండలంలో ఇటుకలు కోట గ్రామంలో నిర్మించవలసిన ఆయుస్మాన్ భారత్ హెల్త్ విలేజ్ క్లినిక్ స్థానిక తహశీల్దారు కార్యాల యం వద్ద నిర్మించి వదిలే యడం వలన చుట్టూ పొదలు పెరిగి నిరుపయోగంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో ఇటుకలకోట నుండి పోలవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రానికి వెళ్ళడానికి ప్రజలు అవస్థలు పడకుండా ఈప్రాంతంలో హెల్త్ క్లినిక్ నిర్మించారు. ఐతే ప్రారంభించకుండా వదిలేయడం వలన నూతన భవనంలో స్టేషనరీ దొంగలపాల య్యింది. దీనికి తోడు సమీపంలో ఉన్న పొదల నుండి పాములు విషకీటకాలు నూతన భవనంలో చేరుతుండడంతో శిధిలావస్థకు చేరుకునే పరిస్థితులు నెల కొన్నాయి.ఈక్లినికిని వినియోగంలోకి తీసుకువస్తే ఆటు దేవరగొంది పునరావాస కాలనీ, ఇటు పైడిపాక చంద్రన్న కాలనీ, రామయ్యపేట పునరావాసకాలనీ, శింగన్నపల్లి పునరావాస కాలనీల ప్రజలు, ఇటుకలకోట పంచాయతీ గ్రామస్థుల వైద్య అవసరాలకు ఉపయోగ పడుతుందని అధికారులు స్పందించి క్లినిక్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## తల్లి పాలు బిడ్డకు సురక్షితం : సిడిపిఓ ఊర్మిళ




**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు ఎంతో సురక్షితమని మొగల్తూరు ప్రాజెక్టు సిడిపిఓ ఊర్మిళ అన్నారు. శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని పసలదీవి గ్రామంలో గర్భిణీలు, బాలింతలతో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఊర్మిల మాట్లాడుతూ పసిబిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు సురక్షితమన్నారు. ఈ పాల ద్వారా బిడ్డకు కావలసిన పోషకాలు అందుతాయి అన్నారు. పర్యవేక్షకురాలు భవాని అంగన్వాడీ కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైఎస్ఆర్సిపి మండల విస్తృత సమావేశం

– వైసీపీ మండల అధ్యక్షుడు బెజవాడ వెల్లడి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి మండల విస్తృత సమావేశంనేడు (ఆదివారం) సాయంత్రం 4 గం.లకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్య క్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండలం విస్తృతస్థాయి సమావేశం ఆగిరి పల్లిలో పామర్తి నాగేశ్వరరావు ఇంటి వద్ద జరుగుతుందని మండల వైసీపీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు తెలిపారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ంనకు ముఖ్య అతిథిగా నూజివీడు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొంటారని రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హెూదాల్లో ఉన్న నాయుకు లు,మాజి సొసైటిఅధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## నేడు చించినాడలో ఐద్వా మండల మహాసభ

**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలంలోని చించినాడ శెట్టిబలిజ పేట రామాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తెన్నేటి లక్ష్మీ సభా ప్రాంగణం నందు ఐద్వా మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి సుగుణ, జిల్లెళ్ళ ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ సభకు ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేతాపద్మ, పొగాకు పూర్ణ హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభకు మండల వ్యాప్తంగా మహిళలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వీధి దీపాలతో వెలిగిపోతున్న వట్లూరు - ఏలూరు ప్రధాన రహదారి

**- ఎమ్మెల్యే చింతమనేని చొరవ**
**- జేసి ధాత్రి రెడ్డి సహకారానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాకు ప్రధాన నగరమైనటువంటి ఏలూరు నగరానికి నిత్యం వేలాదిమంది చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి వెళుతుండటం, అదేవిధంగా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం, చదువులు నిమిత్తం తిరిగి వచ్చే నిత్యం వేలాదిమంది ప్రయాణించే రహదారి అది. అయితే రాత్రి అయిందంటే చాలు చిమ్మ చీకట్లో సింగిల్ లైన్ రోడ్‌లో బ్రతుకు జీవుడా అంటూ ద్విచక్ర వాహన దారులు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిందే. అదే దెందులూరు నియోజవర్గ పరిధిలోని పెదపాడు మండలానికి చెందిన వట్లూరు గ్రామం వద్ద నుంచి జాతీయ రహదారిని కలిపే ప్రధాన కూడలి అయిన ఎస్వీ రంగారావు స్టాట్యూ సెంటర్ వరకు ఉన్న అతి ముఖ్యమైన రోడ్డు. ఏలూరు నగరానికి ప్రముఖ ముఖద్వారంగా కూడా చెప్పవచ్చు.. నిత్యం ఏలూరు నగరానికి వచ్చే ప్రజలు ఏలూరు నగరం నుంచి తిరిగి వెళ్లే ప్రజలు వేలాదిమంది ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ ఉంటారు. అయితే చీకటి పడిందంటే చాలు ఎటువంటి స్ట్రీట్ లైటింగ్ సిస్టం లేకపోవడంతో ఈ రహదారి అత్యంత ప్రమాదకరంగా మారి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతూ ఉంటారు.ఎమ్మెల్యే చింతమనేని వట్లూరు గ్రామం నుంచి నేషనల్ హైవే ని కలిపే కూడలి వరకు కూడా స్ట్రీట్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. వాటిలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి జూన్ 4వ తేదీన వట్లూరు నుంచి నేషనల్ హైవే సెంటర్ వరకు గల రహదారిని ఎమ్మెల్యే ,సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. నిత్యం రాత్రి వేళల్లో వేలాదిమంది ప్రయాణించే ఈ రహదారి లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, అందుకు స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసే అంశంపై ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిని కోరారు.ఏలూరు నగర ప్రజలు, పెదపాడు మండల ప్రజలు సహా ఎంతోమంది ప్రస్తుతం ఈ విద్యుత్ దీప కాంతులతో వెలిగి పోతున్న రహదారిపై ఎంతో సంతోషంగా, హమ్మయ్య అనుకుంటూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు..

# దివ్యాంగుల మధ్య జర్నలిస్ట్ మారెళ్ళ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**భీమవరం,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కరిష్క రించే లక్ష్యంగా తన వాగ్దాటితో పోరాడే డైనమిక్ జర్నలిస్ట్ మహా న్యూస్ చైర్మన్ మారెళ్ళ వంశీకృష్ణ ఆదర్శప్రాయు దన్నారు జనసేన నాయకులు చెన్నమల చంద్రశేఖర్, చింతల పాటి బంగార్రాజు మహా గ్రూప్ చైర్మన్ వంశీకృష్ణ జన్మదినోత్సవాన్ని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సేవా కార్యక్రమాలతో దివ్యాంగుల మధ్య వేడుకగా జరిపారు అభిమానులు,సిబ్బంది.ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ కళాశాలలో అంధ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మారెళ్ళ వంశీకి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నాయకులు. అంధ విద్యార్థుల కు అవసరమైన బ్యాగులు, మిఠాయిలు పంపిణీ చేశారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.దివ్యాంగుల మధ్య జన్మదినోత్సవం జరపడం, వారికి అవసరమైన బ్యాగులు అందిస్తూ, సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. తమ కళాశాలలో దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించి,మొక్కలు నాటిన మహా న్యూస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ ముందుగా మావుళ్ళమ్మ సన్నిధిలో మారెళ్ళ వంశీ కృష్ణ పేరున ప్రత్యేక పూజలు జరిపించారు.

## వ్యాసరచనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి ప్రథమ బహుమతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్ కె అబ్దుల్ మతీన్ సమాచార హక్కు చట్టం 2005 ను పురస్కరించుకొని తాడేపల్లిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఎన్ ఆర్ సి స్థాయిలో నిర్వహించినటువంటి "వ్యాసరచన" పోటీలో ప్రథమ బహుమతి సాధించి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థిని అభినందిస్తూ జోనల్ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారులు సంతృప్తిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆరా తీశారు. శనివారం సాయంత్రం కొంతమంది పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి, ముఖ్యంగా నాణ్యత, సంతృప్తికరమైన పరిష్కారం లభించిందా అని కలెక్టర్ స్వయంగా ఫిర్యాదుదారులు అడిగి తెలుసుకు న్నారు.పరిష్కారమైన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారులకు జిల్లా కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి వారి సమస్య పరిష్కారం, క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకున్న చర్యలు, ప్రజల సంతృప్తి స్థాయిని పజలను అడిగి తెలుసు కుంటున్నారు. ఏలూరు గొల్లాయిగూడెంనకు చెందిన సిహెచ్. లక్ష్మి తన రైస్ కార్డు మాపింగ్ సక్రమంగా జరగలేదని పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేయగా వెంటనే పరిష్కరించారు. సమస్య పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లక్ష్మి కి ఫోన్ చేసి పరిష్కారంపై సంతృప్తి ని అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్య, మీ వద్దకు వచ్చి తెలియజేయగానే పరిష్కారం అయ్యిందని సంతోషంతో కలెక్టర్‌కు లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసారు. ముసునూరుకు చెందిన కె. రాంబాబు తన గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులకు అందుబాటులో ఉండడంలేదని ఫిర్యాదు చేయగా, వ్యవసాయాధికారుల ఆదేశాలతో రైతులకు అందుబాటులో ఉంటున్నారని, తన సమస్య పరిష్కారంపై రాంబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. నూజివీడుకు చెందిన పి.వెంకట్రావు తన గేదె గత వరదలలో కొట్టుకుపోయిందని, పరిహారం అందించాల్సిందిగా దరఖాస్తు చేశారు. అధికారులు దరఖాస్తును పరిశీలించి ఈనెల 4వ తేదీన నూజివీడు సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడంపై దరఖాస్తుదారు తన సంతృప్తిని వెలిబుచ్చారు. జంగారెడ్డిగూడెం రాజులకాలనీకి చెందిన రత్నకుమారి, ఆగిరిపల్లికి చెందిన బి.కోటేశ్వరరావు తల్లికి వందనం దరఖాస్తు అధిక విద్యుత్ వినియోగం కారణంగా తిరస్కరించారని తమ దరఖాస్తులో తెలిపారు. వీటికి సంబంధించి విద్యుత్ సంస్థ వారు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని, మరి కొద్దీ రోజులలో ఈ సమస్య పరిష్కారం కాగలదని అధికారులు తమకు తెలియజేసారని వారు కలెక్టర్ కు తెలియజేసారు. పి.రాంబాబు సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయగా, తదుపరి సదరం స్లాట్ లు విడదల చేసే సమయంలో రాంబాబు దరఖాస్తును పరిగణనలోనికి తీసుకుంటామని అధికారులు తెలియజేసారని రాంబాబు తెలియజేసారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**దెందులూరు,మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని , అన్నదాత ఆనందంగా ఉంటేనే గ్రామం, నియోజకవర్గము, రాష్ట్రం నుంచి దేశం వరకు మొత్తం సుభిక్షంగా ఉంటుందని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ కూటమీ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దెందులూరు నియోజకవర్గంలోని రైతులకు రూ.13 కోట్ల 16 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిం దని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా దర్శి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్న సందర్భంగా పోతునూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్చువల్‌గా పాల్గొన్నారు. అనంతరం పోతునూరు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన వివరిస్తూ కరపత్రాలు స్వయంగా అందజేశారు.

## అన్నదాతల కుటుంబాల్లో ఆనందం ఎన్డీఏ ప్రభుత్వాల లక్ష్యం

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని, దీనికి "అన్నదాత సుఖీభవ" పథకం అమలు చేయడమే నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు "అన్నదాత సుఖీభవ– పిఎం కిసాన్ పథకం' కింద ప్రతి ఏటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఇచ్చిన దానికంటే అదనంగా రూ.6,500 లబ్ధి రైతులకు చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని రూ.48.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయగా, ఏలూరు జిల్లా వ్యాప్తంగా 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల లబ్ధిచేకూరుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## కుకునూరు ఎస్ఐగా రాజారెడ్డి బాధ్యతలు స్వీకారం




**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై,కుక్కునూరు పోలీస్ స్టేషన్‌కు కొత్తగా నియమి తులైన రాజారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్బ ంగా ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలలో న్యాయాన్ని, భద్రతను కలిగించడానికి, నేరాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పని చేస్తానని,ప్రతి పౌరుడిని న్యాయమైన రీతిలో సహకరించేందుకు పోలీస్ వ్యవస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.అలాగే,ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకుంటూ, న్యాయసమ్మతమైన పరిష్కారాలు అందించేందుకు నేరాలపై గట్టి పర్యవేక్షణతో, న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు.

# కేసుల విచారణలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్ర కీలకం






**– వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ శనివారం జిల్లా లో ఉన్న ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ ప్రాంతాలకు చెందిన సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు అన్ని పోలీస్ స్టేషన్‌లలో కోర్టు కానిస్టేబుళ్లతో ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చాలా ప్రముఖమైనది, కోర్టులో విచారణలో ఉన్న అన్ని కేసులకు సంబంధించి విచారణ విషయాలపై అధికారులను అడిగి తెలుసుకుని సదరు కేసులలో సాక్షులను సకాలములో కోర్టు వారి ఎదుట హాజరు పరిచి ముద్దాయిలకు శిక్ష విధించేలాగా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఆదేశాలు ఇచ్చారు. అధికారులు కేసు నమోదు చేసిన వెంటనే సదరు కేసులలో దర్యాప్తు ను పూర్తి చేసి ఛార్జ్ షీట్‌ను కోర్టులో ఫైల్ చేసిన తర్వాత ముద్దాయికి శిక్ష పడుటలో ప్రముఖమైనటువంటి పాత్ర గురుతరమైనటు వంటి బాధ్యత పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ పై ఉన్నదని పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో ఎవరైనా నేరస్థుడు నేరం చేయాలంటే వెన్నులో వణుకు పుట్టే విధముగా కోర్టులో ముద్దాయి లకు శిక్షలు పడే విధముగా కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని ఎస్పీ సూచించారు.ఒక కేసులో ముద్దాయి శిక్ష నుంచి తప్పించు కుంటే అది సమాజానికి చెడు చేస్తుందని పేర్కొన్నారు. కోర్టులో ముద్దాయి లకు శిక్ష పడుట కొరకు సాక్షులను సకాలంలో కోర్టు వారి ఎదుట హాజరు పరిచి ముద్దాయిలకు శిక్ష పడేలగ, బాధితులు మెచ్చే లాగా ముద్దాయిలు భయపడేలాగా కోర్ట్ కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా ,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు , జిల్లా కోర్టు మానిటరింగ్ సెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం 2025 సంవత్స రములో మూడవ జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 13వ తేదీ (రెండవ శనివారం)వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో నిర్వహిస్తున్నామని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులతో పాటు సివిల్, వాహనం ప్రమాద బీమా, బ్యాంకు లావాదేవీలు కుటుంబ వివాదాలు, టెలిఫోన్ బకాయిలు,చిట్ ఫండ్ కేసులు, అమలు పిటీషన్లు (ఇ.పి) ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవా ధికారి కె.రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు అన్ని పనివేళలో ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం నిర్వహించి,కేసుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, కావున కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా లేదా నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను లేదా అన్ని కోర్టుల పరిధిలోని మండల న్యాయ సేవాధికార కమిటీలను సంప్రదించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కేసులను పరిష్కరించుకోవడంలో గాని మరి ఏ ఇతర సమస్యలు ఎదురైన 15100 లేదా 08812 224555ను సంప్రదించవచ్చని ,ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం డబ్బు ఆదా అవుతుందని తెలియజేశారు.


## నాటక రంగానికి విశేష సేవలు అందించిన బళ్ళారి రాఘవ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మానవతా కళాప్రపూర్ణుడు బళ్ళారి రాఘవ అని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో శనివారం బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బళ్ళారి రాఘవ చిత్ర పటానికి డి ఆర్ వో. వి.విశ్వేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బళ్ళారి రాఘవ నాటక రంగంలో సంచలనాలు సృష్టించి సినిమా రంగం వైపు వెళ్ళిన గొప్పనటులు అన్నారు. తొలితరం కథానాయకులలో రాఘవ ఒకరని ఆయన పేర్కొన్నారు. కళా రంగానికి వీరూ చేసిన సేవలకు గుర్తింపుగా 1981లో తపాలా బిళ్ళను విడుదల చేసారన్నారు. మొట్ట మొదటిసారిగా తెలుగు సినీ పరిశ్రమకు బళ్ళారి నుంచి బళ్ళారి రాఘవకు ఈ గౌరవం దక్కిందన్నారు. కార్యక్రమంలో జిల్లా సెట్వెల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు,జిల్లా టూరిజం మేనేజరు యస్.పట్టాభి రామన్న,కలెక్టరేట్ లోని పలు విభాగాల సూపరింటెండెంట్‌లు ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వం బిగిస్తున్న అధాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**– 5న ధర్నాలను జయప్రదం చేయండి : ఏఐటియుసి పిలుపు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటీయూసీ అనుబంధ, ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం విస్తృత సమావేశం శనివారం సంఘ అధ్యక్షులు బరగడ పోతురాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం విధానాలనే కొనసాగిస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలపై రుద్దుతున్నదని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల విద్యుత్తు భారాన్ని మోపుతోందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి,కూటమి నేతలు వైసిపి పెంచిన కరెంటు చార్జీల పై బాదుడే బాదుడు అని నిరసనలు తెలిపారని, నేడు అదే బాదుడును కూటమి నేతలు పాటిస్తున్నారని దుయ్యబట్టారు. 5న జరిగే ధర్నాల్లో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు కార్యకలాపాలు రిపోర్టును ప్రవేశపెట్టారు. జమ ఖర్చుల నివేదికను కోశాధికారి చింతపల్లి కూర్మారావు ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ఆర్యవరపు వెంకటేశ్వరరావు (చిన్ని), పసుపులేటి దుర్గారావు ఉప్పు గంగాధర్ రావు పాల్గొన్నారు.

## భారతీయ రంగస్థలం వైభవాన్ని విదేశాలలో సాటి చెప్పిన బళ్ళారి రాఘవ

**– కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి**




**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో బళ్లారి రాఘవ జయంతి కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ మానవతా కళాప్రపూర్ణుడు బళ్ళారి రాఘవ అని పేర్కొన్నారు. తొలితరం కళామతల్లి ముద్దుబిడ్డలలో బళ్ళారి రాఘవ ఒకరిని అన్నారు. భారతీయ రంగస్థల వైభవాన్ని విదేశాల్లో చాటి చెప్పిన రాఘవ ఒకరని ఆయన పేర్కొన్నారు. బళ్లారి రాఘవకు గుర్తింపుగా ఆంధ్ర కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించ బడ్డార న్నారు.కళా రంగానికి వీరూ చేసిన సేవలకు గుర్తింపుగా 1981 లో తపాలా బిళ్ళను విడుదల చేసారన్నారు. జాతి ప్రగతికి, మూఢాచారాల నిర్మూలనకు నాటకరంగం ప్రధాన సాధనమని భావించి నాటకరంగం అభివృద్ధికి ఎనలేని బళ్లారి రాఘవ కృషిచేశారన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ల్యాండ్ సూపరిం టెండెంట్ సి.హెచ్ రవికుమార్, ఏవో చంద్ర శేఖర్, డీటీలు సూర్యనారాయణ, మద్రాపు సన్యాసిరావు, సూర్య నారాయణ రాజు, నాగమణి, తదితరులు ఉన్నారు.

## 4,5,6 తేదీలలో నంద్యాలలో పి.డి.ఎస్.యు శిక్షణా తరగతులు




**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఆగస్టు 4 5 6 తేదీల్లో నంద్యాల్లో జరిగే పి.డి.ఎస్. యు రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయ ప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నగరంలోని పలు కళాశాల లో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఏలూరు డిగ్రీ కళాశాలలో జరిగిన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న పి.డి.ఎస్. యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పి.డి.ఎస్.యు నాయకుల్ని ,కార్యకర్తల్ని రాజకీయంగా చైతన్య పరిచేందుకు,సిద్ధాంతాలు పట్ల అవగాహన కల్పించేందుకు ,విద్యారంగంలో వస్తున్న మార్పుల పట్ల విద్యార్థులను ఎప్పటిక ప్పుడు అప్రమత్తం చేసేందుకు వాటిపై అవగాహన కల్పించే ందుకు ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని నాని తెలిపారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి దాదాపు 50 మంది విద్యార్థులు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల హాజరవ్వడం జరుగుతుందని నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి శాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణం టిక్కెట్ల జారీపై అవగాహన




**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్య క్రమం స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణంపై జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నం సిబ్బందికి టిక్కెట్లు ఎలా ఇవ్వాలి, ప్రయాణీకులతో మర్యాదపూర్వకమైన ప్రవర్తనలపై తగిన సూచనలు సలహాలు అందించటం జరిగింది. 0 టిక్కెట్టు ని టిమ్ మిషన్‌లో సూచించే విధంగా ఇవ్వాలని ఎంత మంది ప్రయాణికులు బస్సు ఎక్కినా కంగారు పడకుండా తొందరపాటు లేకుండా ఆదరణతో విధులు నిర్వహించాలని కార్మికులలో స్ఫూర్తి నింపారు.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం
# రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం






– జిల్లాలో 1,03,751 మంది రైతులకు రూ.71.14 కోట్లు జమ
– కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ,ఎమ్మెల్యే రాఘరామ కృష్ణంరాజు

ఉండి,మేజర్ న్యూస్ : ఉండి మండలం, ఎన్.ఆర్.పి అగ్రహారం ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ సన్మాన్ నిధి పథకాన్ని 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించి ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికి అండగా నిలిచారన్నారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46.86 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 3,174 కోట్ల రూపాయలు జమ చేస్తుండగా, దీనిలో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద 831 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 2,342 కోట్ల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు. అలాగే జిల్లాలో 1,03,751 మంది రైతులకు మొత్తం రూ.70.14 కోట్ల రూపాయలు జమ చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 18.24 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 51.88 కోట్ల రూపాయలు కలిపి అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి,ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందని, రైతాంగానికి ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రైతాంగం వ్యవసా యంతో పాటు చిరుధాన్యాల సాగుపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయని అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఉత్పత్తులను పండించేందుకు కొత్త ఆలోచనలతో రైతులు ముందుకు రావాలన్నారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా 1,03,751 మంది రైతులకు రూ.71.14 కోట్లు రైతులకు పెట్టుబడి సాయం నేరుగా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం కింద ఉండి నియోజకవర్గంలో 9,629 మంది అర్హులైన రైతులకు 6,50,45,000 కోట్ల రూపాయల నమూనా చెక్కును ఆయన రైతులకు అందజేశారు.ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక వ్యవసాయ రంగం బాగుంటే అన్ని రంగాలు బాగుంటాయని, ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నది అన్నారు. దీనికి సంబంధించి రైతులకు ఏమైనా అభ్యంతరాలు, సమస్యలు ఉంటే 15521 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పరిష్కరించుకోవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక మూలాలన్నీ వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. కరోనా సమయంలో అన్ని రంగాలు నష్టపోయినప్పటికీ ఒక్క వ్యవసాయ రంగం మాత్రం ఎగువకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.ముందుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత ,ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏడి ఏ.కె.ప్రతాప్ జీవన్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ హటారి జె.వి ప్రసాద్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మార్టేరు సహదేవరెడ్డి,కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు, తాహసిల్దార్, నాగార్జున, ఎంఏఓ నిమ్మల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ, ఎంపీటీసీ కె.రమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు జుత్తిగ నాగరాజు, ఎం.గాదిరాజు వెంకటేశ్వరరాజు, హరిమిరప నాగరాజు, పేరిచర్ల సుభాష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వ పయనం






**– చొదిమెళ్ళలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ప్రారంభం**
**– ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఐదుకోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షలకు అద్దంపట్టేలా సుస్థిరాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. దీనిలో భాగంగానే దేశానికి వెన్నెముకగా ఉన్న అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని స్పష్టంచేశారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం మొదటి విడత అమలులో భాగంగా ఏలూరులోని చొదిమెళ్ళలో శనివారం రైతులతో నిర్వహించిన సభ అట్టహాసంగా జరిగింది. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 998 మంది లబ్దిదారులైన రైతులకు అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకంలో భాగంగా తొలి ఏడాదిలో మొదటి విడత పెట్టుబడిసాయంగా విడుదలైన 69లక్షల 86వేల రూపాయల విలువైన నమూనా చెక్కును ఎమ్మెల్యే చంటి, రెడ్డి అప్పల నాయుడు తో కలిసి రైతులకు అందించారు. పలువురు కౌలు రైతులకు కౌలు కార్డులను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రైతులనుద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే బడేటి చంటి, రైతే దేశానికి రాజు అని అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండేలా చొదిమెళ్ళలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ న్యాయం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తోందని చెప్పారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కూడా అమలు చేయనున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు,ఏపి ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏలూరు అర్బన్ తహశీల్దార్ కుంచె గాయత్రి, శనివారపు పేట కో – ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కోనేరు వంశీకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు,27వ డివిజన్ ఇన్‌ఛార్జ్ యడ్లపల్లి శివ, డివిజన్ జనసేన ఇన్‌ఛార్జ్ బెజవాడ నాగభూషణం, డివిజన్ కో ఇంచార్జ్ బోడెం వెంకటరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్నేపల్లి తిరుపతిరావు, ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షులు చల్లారి శ్రీనివాస్ మరియు నీటి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సాహితీవేత్త బందా ఇక లేరు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రముఖ సాహితీవేత్త, పూర్వపు ఐటిఐ ప్రిన్సిపాల్, వ్యాఖ్యాత హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) సభ్యులు, కళారంగంలో ఎన్నో సంస్థలకు విశిష్ట సేవలు అందిం చిన వి.బందా (74) ( వెంకయ్య బందా) శనివారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాదులో పరమపదించారు.3వ తేదీ ఆదివారం ఏలూరు సత్రంపాడు లోని విద్యా వికాస్ వద్ద గల వారి నివాసంలో బందా అంత్యక్రియలు కార్యక్రమాలు జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయనకు ఇరువురు కుమార్తెలు గలరు. సాహిత్య రంగంలో బందా ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో కళా సంస్థలకు వారి విలువైన సేవలు అందించారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల ఏలూరులోని కళా సంస్థలు హిందూ యువజన సంఘం( వైఎంహెచ్ ఏ),అనేక సాహిత్య, కళా సంస్థల సభ్యులు బందా మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

## పొగాకు బేళ్ళ దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

**– టి.నరసాపురం ఎస్ఐ జయబాబు వెల్లడి**



**టి.నర్సాపురం, మేజర్ న్యూస్:** టీ.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్య భాస్కరరావు అనే వ్యక్తికి చెందిన 14 పొగాకు బేళ్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి గురి చేసిన ఘటనపై పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. గత నెల 28వ తేదీన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు టీ. నర్సాపురం పోలీస్ స్టేషన్ లో సీఆర్. నెంబర్. 89/2025 గా కేసు నమోదు చేసి, ఎస్ఐ జయబాబు దర్యాప్తు చేశారు.టెక్నికల్ ఆధారాలను ఆధారంగా నలుగురు నిందితులను గుర్తించి,వారి నుండి దొంగిలించిన పొగాకు బేళ్లు, నేరానికి ఉపయోగించిన అశోక్ లేలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్సై జయబాబు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు, రౌడీయిజం లాంటి సంఘటనల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .ప్రజలు పోలీసులకు సహకరించాలనీ, శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజలు సమష్టిగా ముందుకు వచ్చే సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ కోరారు.

## నిస్వార్థ కళా సేవకుడు బళ్లారి రాఘవ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు నాటకరంగ పితామహుడు, గొప్ప న్యాయవాది , నిస్వార్థ కళా సేవకుడు బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకొని,జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు బళ్లారి రాఘవ చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ బళ్లారి రాఘవ 1880, ఆగష్టు 2న అనంతపురం జిల్లా తాడిపత్రిలో జన్మించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలో నాటకరంగం ద్వారా సామాజిక మార్పులకు దోహదపడిన మహెూన్నత వ్యక్తి. న్యాయవాదిగా వ్యాపకంగా ఉండి కూడా, కళా రంగ అభివృద్ధి కోసం తన సంపదను, సమయాన్ని వెచ్చించారు. ఆయన చేసిన సేవలు నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్, ఆర్ఐ పవన్ కుమార్, ఆర్.ఎస్.ఐ భాస్కర్ రావు, డీసీఆర్బీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.